
ఆంధ్రజ్యోతి
andhrajyothy.com బుధవారం ఉష్ణోగ్రత గరిష్ఠం 39.0। కనిష్ఠం 21.8
నిజామాబాద్
జిల్లా వార్తలు
5
గురువారం 22 మే 2025





• కమ్మర్‌పల్లి మార్కెట్ యార్డులో తడిసిన ధాన్యం

జిల్లాలో భారీ వర్షం

» జిల్లా వ్యాప్తంగా 22.5 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు

» ధర్పల్లి మండలంలో 76.5 మి.మీ » అకాల వర్షంతో తడిసిన ధాన్యం



• నర్సింగ్‌పల్లి ప్రధాన రోడ్డుపై విరిగి పడిన చెట్టు

నిజామాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో భారీ వర్షం కురిసింది. పలు మండలాల పరిధిలో చెట్లు విరిగిపడ్డాయి. కొన్నిచోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వేసవి ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న జిల్లా వాసులకు ఈ వర్షంతో ఊపిరి పీల్చుకోగా పలు మండలాల పరిధిలో మాత్రం అత్యధికంగా పడటంతో నీళ్ల నిలిచాయి. ధాన్యం కుప్పలు తడిసిపోయాయి. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు భారీ వర్షం కురిసింది. జిల్లాలో సరాసరి 22.5 మిల్లీమీటర్ల వర్షం కురవగా అత్యధికంగా ధర్పల్లి మండలంలో 76.5 మిల్లీమీటర్లుగా నమోదైంది. మోపాల్ మండలంలో 47.4 మిల్లీమీటర్ల, వేల్పూర్ మండలంలో 41.2 మిల్లీమీటర్ల వర్షం పడింది. జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల పరిధిలో ఓ మోస్తారు వర్షం నుంచి భారీ వర్షం నమోదైంది. కాగా, ఆర్మూర్, కమ్మర్‌పల్లి మండలాల పరిధిలో ఆరబోసిన ధాన్యం తడిసి ముద్దయింది. ఊహించని విధంగా అర్ధరాత్రి వర్షం పడటంతో కొనుగోలు కేంద్రాలు, కల్లాల వద్ద ఉన్న ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. జిల్లాలో ధాన్యంతో పాటు నువ్వులు, సజ్జలు కూడా కొన్ని గ్రామాల పరిధిలో తడిచిపోయాయి. నవీపేట, మోపాల్ మండలాల పరిధిలో గాలులకు చెట్లు విరిగాయి. నవీపేట మండలంలో ఉరుములతో పాటు పిడుగులు పడ్డాయి.



• ఆర్మూర్‌లో తడిసిన ధాన్యం బస్తాలు



• కమ్మర్‌పల్లిలో తడిసిన నువ్వులు

రూరల్ వ్యవసాయ శాఖ ఏడీఏపై సస్పెన్షన్ వేటు

నిజామాబాద్ అర్బన్, మే 21 (ఆంధ్రజ్యోతి): నిజామాబాద్ రూరల్ మండల వ్యవసాయ శాఖ ఏడీఏ ప్రదీప్‌పై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రఘునందన్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. రూరల్ ఏడీఏగా పని చేస్తున్న ప్రదీప్ తమను వేధిస్తున్నాడని ఈ నెల 14న కలెక్టరేట్‌లో ప్రవీణ్ కుటుంబ సభ్యులు నిరసన వ్యక్తం చేసిన ఘటనపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకున్నారు. ధర్పల్లి మండల వ్యవసాయాధికారిగా పనిచేస్తున్న సంఘం ప్రవీణ్ గతే డాది జరిగిన పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా విధి నిర్వహణలో గుండె పోటుతో చనిపోయాడు. ప్రవీణ్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున రావాల్సిన బెనిఫిట్స్ అందజేయడంలో రూరల్ ఏడీఏ ప్రదీప్ నిర్లక్ష్యం చేశాడు. దానితో అతని కుటుంబానికి ఏడాది కాలంలో రావాల్సిన ప్రయోజనాల్లో ఒక్క రూపాయి కూడా రాలేదు. కనీసం కారుణ్య నియామకంతో పాటు ప్రయోజనాల ఫైల్‌ను సైతం రూపొందించడంలో ఏడీఏ ప్రవీణ్ కుటుంబ సభ్యులను వేధింపులకు గురిచేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా ఆయన అదనపు కలెక్టర్ ద్వారా విచారణ జరిపించి ఏడీ ప్రదీప్‌పై చర్యలకు సిఫారసు చేశారు. ఈ క్రమంలోనే ప్రవీణ్ కుటుంబ సభ్యులు కలెక్టరేట్ వద్ద నిరసనకు దిగారు. వారికి తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ మండల వ్యవసాయాధికారుల సంఘం మద్దతు తెలిపింది. ఏడీఏను సస్పెన్షన్ చేయాలని లేకపోతే తాము సామూహిక సెలవులో వెళ్తామని హెచ్చరించారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు ఈ విషయంలో వ్యవసాయ శాఖ కమిషనర్‌కు నేరుగా మాట్లాడడంతో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ సింగిరెడ్డి, అకౌంట్స్ ఆఫీసర్ శివాజిపటేల్ లతో విచారణ జరిపించారు. వారు వ్యవసాయ శాఖ జిల్లా కార్యాలయంలో, రూరల్ ఏడీఏ కార్యాలయంలో విచారణ జరిపి నివేదికను కమిషనర్‌కు అందజేశారు. విచారణ నివేదిక ఆధారంగా వ్యవసాయ శాఖ రూరల్ ఏడీఏ ప్రదీప్‌ను సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.


ఏసీబీ వలలో గొట్టుముకల పంచాయతీ కార్యదర్శి

• రూ.18వేల లంచం తీసుకుంటూ పట్టుబడిన గంగామోహన్



ఏసీబీకి చిక్కిన కార్యదర్శి మోహన్

ఆర్మూర్ రూరల్, మే 21 (ఆంధ్రజ్యోతి): మాక్లూర్ మండలం గొట్టుముకల గ్రామ పంచాయతీ కార్యదర్శి గంగామోహన్ రూ.18 వేలలం చం తీసుకుంటూ బుధవారం ఏసీబీ అధికా రులకు పట్టుబడ్డాడు. ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ వెల్లడించిన వివరాల ప్రకారం.. గొట్టుముకలకు చెందిన రాజేందర్ తన ఇంటి నిర్మాణ అనుమతి కోసం గ్రామ పంచాయతీ కార్యదర్శి మోహన్‌ను రెండు నెలల క్రితం సంప్రదించాడు. ఇందుకోసం రూ.20వేల లంచం ఇవ్వాలని కార్యదర్శి డిమాండ్ చేయగా రూ.18వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడు. అయితే లంచం ఇవ్వడం ఇష్టంలేని బాధితుడు.. ఈ విషయమై ఏసీబీ అధికారులకు ఫిర్యాదు చేశాడు. దీంతో పక్కా పథకం ప్రకారం.. రాజేందర్ బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి గంగా మోహన్‌కు రూ. 18వేల లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆ తర్వాత అతన్ని అరెస్టు చేసి నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపర్చినట్టు ఏసీబీ డీఎస్పీ శేఖర్‌గౌడ్ తెలిపారు.



అధికారుల పనితీరుపై నజర్

» మండల స్థాయిలోని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు

» సమస్యల పరిష్కారానికి ఏర్పాట్లు » కీలక శాఖల అధికారులతో ఉన్నతాధికారుల సమావేశం

నిజామాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): మండల స్థాయిలో అధికారుల పనితీరుపై జిల్లా ఉన్నతాధికారులు నజర్ పెట్టారు. అధికారుల్లో జవాబుదారీతనం తీసుకువచ్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపడుతున్నారు. రెవెన్యూ, పంచాయతీ, వ్యవసాయ శాఖలతో పాటు అన్ని ఇంజనీరింగ్ శాఖల అధికారులు కార్యాలయాల్లో నిర్ణీత సమయాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఇంజనీరింగ్ శాఖల అధికారులు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండటంతో పాటు గ్రామాల నుంచి వచ్చే రైతులు, ప్రజలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నారు.

జిల్లాలోని అన్ని మండలాల పరిధిలో మండల కార్యాలయాలు ఉన్నాయి. వీటి పరిధిలో రెవెన్యూ, మండల ప్రజాపరిషత్ కార్యాలయాలకు ప్రత్యేక భవనాలు ఉన్నాయి. వీటితో పాటు వ్యవ సాయ, విద్యాశాఖ, పశుసంవర్ధక శాఖ, ఉద్యానవన శాఖ, స్త్రీ, శిశుసంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ శాఖల కార్యాలయాలు ఉన్నాయి. మండల స్థాయిలో ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ శాఖలు పనిచేస్తున్నాయి. ఈ శాఖలకు సంబంధించి పనులను గ్రామాల పరిధిలో చేపడుతున్నారు. మండల స్థాయిలో ఎక్కువగా తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ, పంచాయతీ శాఖల అధికారులు అందుబాటులో ఉంటున్నారు. వీరితో పాటు పోలీసు అధికారులు ఉంటున్నారు. విద్య శాఖ అధికారులతో పాటు స్త్రీ, శిశుసంక్షేమ శాఖ అధికారులు కూడా మండల స్థాయిలో పని చేస్తున్నారు. ఆయా శాఖల కార్యక్రమాలను పర్యవేక్షిస్తున్నారు. ప్రధానంగా ఇంజనీరింగ్ శాఖల అధికారులు మాత్రం ఎక్కువగా అందుబాటులో ఉండటం లేదు. మండలస్థాయిలో పనిచేసే ఏఈలు, ఏఈఈలు, ఆయా శాఖల సిబ్బంది పనిచేస్తున్న గ్రామాల నుంచి వచ్చే వారికి మాత్రం అందుబాటులో ఉండటం లేదు. అవసరమైన వారు డీఈ, ఈఈ కార్యాలయాలకు వెళితేతప్ప దొరకడం లేదు. మండల స్థాయిలో జరిగే పనుల కోసం డివిజన్, జిల్లా కేంద్రాలకు ప్రజలు రావాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వీరందరిని మండల స్థాయిలోనే పూర్తిస్థాయిలో పనిచేయించడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చర్యలను చేపడుతున్నారు. ఇంజనీరింగ్ శాఖలకు సంబంధించి కొన్ని కార్యాలయాలు మండల ప్రజా పరిషత్ ఆవరణలో ఉండగా మరికొన్ని కార్యాలయాలు ఆయా మండల కేంద్రాల్లో ప్రైవేటు భవనాల్లో ఉన్నాయి. వీరందరూ అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టడంతో పాటు ఉదయం, సాయంత్రం వారికి సంబంధించిన అటెండెన్స్ పరిశీలించడంతో పాటు మండల స్థాయిలో అందుబాటులో ఉండే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మధ్యనే ఆయా శాఖలకు చెందిన ఈఈలు, ఎస్ఈలతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. జిల్లాలో ఆయా శాఖల తరఫున జరుగుతున్న పనులపై సమీక్షించడంతో పాటు అధికారుల పనితీరుపైన కూడా సమీక్షించారు. గడిచిన కొన్ని నెలలుగా గ్రామాలకు సంబంధించిన పిటిషన్లు మండల స్థాయిలో పరిష్కారం అయ్యేవి ఎక్కువగా వస్తున్నాయి. ప్రతీ సోమవారం జరిగే ప్రజావాణిలో అధికారులకు ప్రజలు ఫిర్యాదులు చేస్తున్నారు. మండల స్థాయిలో అధికారులను అందుబాటులో ఉంచి వీటిని అక్కడే పరిష్కారం అయ్యే విధంగా చూస్తే ఎక్కువ పిటిషన్లు వచ్చే అవకాశం తగ్గుతుందని భావిస్తున్నారు. కొన్ని శాఖల అధికారుల పనితీరుపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తుండటంతో సమన్వయం చేసి వారిని కార్యాలయాల్లో ఉండే విధంగా చూస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని భావించడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. మండల స్థాయిలో అందరూ అందుబాటులో ఉండేందుకు చర్యలు చేపడుతున్నట్లు జిల్లాకు చెందిన ఉన్నతాధి కారులు తెలిపారు.

పోలీసు స్టేషన్లను తనిఖీ చేసిన సీపీ సాయి చైతన్య



డిచ్‌పల్లి పోలీసు స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న సీపీ



ధర్పల్లి పోలీసు స్టేషన్‌లో..

డిచ్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పోలీసు స్టేషన్‌ను పోలీసు కమిషనర్ సాయి చైతన్య బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ మల్లేష్, ఎస్సై షరీఫ్, ట్రైనీ ఎస్సై సుహాసినితో వివరాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గంజాయికి బానిసైన వారికి కౌన్సెలింగ్ నిర్వహించి గంజాయి కేసులు తగ్గుముఖం పట్టే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామీణ స్థాయిలో సైబర్ నేరాలు పూర్తిగా తగ్గే విధంగా పోలీసులు అవగాహన కల్పించాలని సూచించారు. అనంతరం ఠాణా పరిసరాలను సీపీ కలియ తిరిగారు.

గంజాయి నిర్మూలనకు కృషి చేయాలి..

ధర్పల్లి: మండలంలో గంజాయి నిర్మూలనకు కృషి చేయాలని పోలీసు కమిషనర్ సాయి చైతన్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ సీపీ తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్ ఆవరణను పరిశీలించారు. రిసెప్షన్ సెంటర్ల పనితీరుపై ఆరా తీశారు. సైబర్ మోసగాళ్ల నుంచి ప్రజలను అప్రమత్తంగా ఉండేలా చూడాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించేలా అవగాహన కల్పించాలన్నారు.


ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలి..

• మాతా శిశు సంక్షేమ జిల్లా ప్రాజెక్టు అధికారి

ఇందల్వాయి: ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని మాతా శిశు సంక్షేమ జిల్లా ప్రాజెక్టు అధికారి డాక్టర్ సుప్రియ సూచించారు. ఇందాల్వాయిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో ప్రతీ సోమవారం, మంగళవారం జరిగే అమ్మ ఒడి కార్యక్రమంలో చేపడుతున్న సేవలపై ఆరా తీశారు. సంబంధిత రిజిస్టర్లను పరిశీలించారు. ప్రతీ మూడు నెలల ఈడీడీ క్యాలెండర్లు అందుబాటులో ఉంచుకోవాలని, ప్రసవానికి దగ్గరగా ఉండే గర్భిణులకు ఫోన్ చేసి వారి యోగక్షేమం కనుక్కోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం జరిగితే కలిగే లాభాలను ప్రతీ గర్భిణికి ఆరోగ్య విద్య బోధించాలన్నారు. కార్యక్రమంలో వైద్య అధికారి క్రిస్టిన, ఆయుష్ వైద్యాధికారి భువన, ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న డాక్టర్ సుప్రియ



సబ్ స్టేషన్ల మరమ్మతులపై విద్యుత్ శాఖ దృష్టి

• వానాకాలంలో సరఫరాకు ఇబ్బందులు లేకుండా చర్యలు • కొత్త సబ్‌స్టేషన్లను అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు

నిజామాబాద్, మే 21 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): జిల్లాలో వానాకాలం కోసం విద్యుత్ శాఖ అధి కారులు సిద్ధమవుతున్నారు. వర్షాల నేపథ్యంలో జిల్లాలో మరమ్మతులపై దృష్టి పెట్టారు. సబ్ స్టేషన్ల వారీగా మరమ్మతులను కొనసాగిస్తూనే కొత్త సబ్ స్టేషన్లను ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. కొన్ని సబ్‌స్టేషన్ల కెపాసిటీని పెంచుతూ లైన్‌ల మరమ్మతులను పూర్తి చేస్తున్నారు. జిల్లాలో అన్ని గ్రామాల పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్లను మరమ్మతులు చేయడంతో పాటు వర్షాలకు దెబ్బతినే అవకాశం ఉన్నందున ముందస్తుగా అన్నింటిని సిద్ధం చేస్తున్నారు. జూన్ ఆరంభం నుంచి పంటల సాగు మొదలు కానుండటంతో వ్యవసాయానికి 3ఫేస్ కరెంట్ సరఫరా చేయవల్సి ఉండటంతో ఈ ఏర్పాట్లను కొనసాగిస్తున్నారు. వ్యవసాయ పంటలు ప్రస్తుతం లేనందున విద్యుత్ డిమాండ్ తగ్గగా పంటల సాగు మొదలైతే మళ్లీ పెరిగే అవకాశం ఉండటంతో ముందస్తుగానే అంచనా వేస్తూ సరఫరా చేసేందుకు సిద్ధమవుతున్నారు. జిల్లాలో ప్రతీ సంవత్సరం వానాకాలం ఆరంభంలో విద్యుత్ శాఖ అధికారులు మరమ్మతులను కొనసాగిస్తారు. జిల్లాలోని అన్ని గ్రామాల పరిధిలో లైన్‌లను పరిశీలించడంతో పాటు పలుచోట్ల ఈ మరమ్మతులను కొనసాగిస్తు న్నారు. వర్షాకాలం ఆరంభం కాగానే గాలులకు చెట్లు పడిపోవడం, లైన్‌లు దెబ్బతినే అవకాశం ఉన్న ప్రాంతాల్లో చర్యలు చేపట్టారు. లైన్‌లకు పక్కన పెరిగే చెట్లను గుర్తిస్తూ వాటిని తీసివేయ డంతో పాటు సరఫరాకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లను చేస్తున్నారు. వర్షాకాలం ముందే దెబ్బ తిన్న పోల్స్‌ను సరిచేయడంతో పాటు కొత్తగా మంజూరైన సబ్‌స్టేషన్ల పనులు పూర్తిచేసే విధంగా ఏర్పాట్లను చేస్తున్నారు.

నూతన సబ్‌స్టేషన్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు

జిల్లాలో కొత్తగా మంజూరైన తాటిపల్లి, తిర్మన్‌పల్లి, న్యాల్‌కల్, జీబీతండా, వాడి, రహమత్‌నగర్, ఎత్తొండ, పూలాంగ్ వద్ద ఏర్పాటు చేస్తున్న సబ్ స్టేషన్ పనులను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ప్రస్తుతం ఉన్న 40 సబ్ స్టేషన్లను రెనోవేట్ చేయడంతో పాటు వానా కాలంలో ఇబ్బందులు కాకుండా చర్యలను తీసు కుంటున్నారు. వానాకాలంలో 5లక్షల 60వేల ఎకరాల వరకు పంటలు సాగు అవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేయడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యవసాయం ఎక్కువగా బోర్లపై ఆధారపడి జిల్లాలో రైతులు సాగు చేస్తుండటంతో వాటి సరఫరాకు సమస్యలు లేకుండా చూసేందుకు ఈ మరమ్మతులను కొనసాగిస్తున్నారు. జిల్లాలోని లక్షా 75వేల వ్యవసాయ పంప్‌సెట్లకు పంటలు వేసే సమయంలో 3ఫేస్ కరెంటు సరఫరా అయ్యే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. వ్యవసాయంతో పాటు వర్షాకాలంలో గృహాలకు, కమర్షియల్ సరఫరాకు ఇబ్బందులు లేకుండా పనులను చేస్తున్నారు. వేసవి కావడం పంటలు లేకపోవడం వల్ల ప్రస్తుతం జిల్లాలో విద్యుత్ వినియోగం భారీగా తగ్గింది. ప్రతీరోజు 6.5 మిలియన్ యూనిట్ల వరకు వినియోగం అవుతుంది. గత నెలలో పంటలు ఉండే సమయంలో ప్రతీరోజు 12 మిలియన్ యూనిట్ల వరకు వినియోగం అయ్యేది. జూన్ ఆరంభంలో వర్షాలు మొదలైతే పంటలు సాగు సమయంలో మళ్లీ వినియోగం పెరగనుంది. వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మున్సిపాలిటీలతో పాటు గ్రామాల పరిధిలో సరఫరాకు ఇబ్బందులు లేకుండా మరమ్మతు పనులు చేపడుతున్నామని జిల్లా విద్యుత్ శాఖ అధికారి రవీందర్ తెలిపారు. విద్యుత్ వినియోగానికి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

వర్షాకాలం సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

• జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్



పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాస్

ఇందల్వాయి, మే 21 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీలను 4 జోన్‌లుగా విభజించి ప్రత్యేక శానిటైజేషన్ చేయాలని వర్షాకాలం వస్తున్నందున నీటి గుంటలు, పిచ్చి మొక్కలను తొలగించి డ్రైనేజీలను శుభ్రం చేసి వాటర్ లీకేజీలు లేకుండా చేయాలన్నారు. ఇంటి పన్నులు వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. కార్యదర్శులు సక్రమంగా విధులకు హాజరు కావాలని ఉదయం 10గంటలకు వాట్సాప్ గ్రూపుల్లో తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో అనంత్ రావు, ఎంపీవో రాజ్‌కాంత్, కార్యదర్శులు పాల్గొన్నారు.

బోధన్ పట్టణంలో రూ.30కోట్లతో ఇందిరమ్మ ఇళ్లు


ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేస్తున్న సుదర్శన్‌రెడ్డి

బోధన్‌రూరల్,మే21(ఆంధ్రజ్యోతి): బోధన్ నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని బోధన్ పట్టణంలోనే 600ఇందిరమ్మ ఇళ్లు మొదటి విడతలో మంజూరయ్యాయని 30కోట్లతో ఇందిరమ్మ ఇళ్ల పనులు ప్రారంభమయ్యాయన్నారు. ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్ధిదారులు నిర్మాణాలను వేగవంతం చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. మహిళలు అవసరమైతే డ్వాక్రా సంఘాలలో డబ్బులు తీసుకోవాలన్నారు. తీసుకున్న డబ్బులు సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. గత ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో పేద ప్రజలకు బోధన్‌లో ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. ప్రజల సంక్షేమం కోసం ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు విడతల వారిగా అందుతాయన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు వెళ్లవద్దని, దళారులను ఆశ్రయించవద్దన్నారు. పట్టణంలోని పాన్‌గల్లీ, రాకాసిపేట్, శక్కర్‌నగర్ తదితర అన్ని వార్డులలో బుధవారం ఆయన పర్యటించి ఇందిరమ్మ ఇళ్లకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, గ్రంథాయల సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మ శరత్ రెడ్డి, టీపీసీసీ

● అర్హులైన లబ్ధిదారులందరికీ ఇళ్ల మంజూరు: బోధన్ ఎమ్మెల్యే

డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు పాషా మోయినోద్దీన్, కౌన్సిలర్లు దాము, శరత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ మున్సిపల్ డీఈ, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● షాదీముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

బోధన్ పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపంలో బుధవారం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి షాదీముబారక్, కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపడుచుల పెళ్లిళ్లకు లక్ష రూపాయలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. 120లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్, గ్రంథాయల సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తూము పద్మశరత్‌రెడ్డి, టీపీసీసీ డెలిగేట్ గంగాశంకర్, మండల అధ్యక్షులు నాగేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షులు పాషా మోయినోద్దీన్, కౌన్సిలర్లు దాము, శరత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ మున్సిపల్ డీఈ, తహీల్దార్ విఠల్, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

● వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం బోధన్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్‌తో కలిసి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీలను ఎప్పటికప్పుడు తీయించి వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. అనంతరం మున్సిపాలిటికి వచ్చే ఆదాయంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. మున్సిపాలిటీ ఆదాయ సమీకరణకు చర్యలు చేపడుతున్నామని పట్టణ అభివృద్ధికి పన్నులు చెల్లించి ప్రతి ఒక్కరు. ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, డీఈ యోగేష్, ఏఈ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


ఎడపల్లిలో అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

● అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

ఎడపల్లి:ఎడపల్లి మండలంలో విధులు నిర్వహి స్తున్న మండల స్థాయి అధికారులు మండల ప్రజలకు అందుబాటులో ఉండాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయాన్ని బుధవారం ఎమ్మెల్యే సు దర్శన్‌రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయ హాజ రు పట్టికను పరిశీలించారు. మండలంలో విధులు నిర్వహిస్తున్న పంచా యతీ రాజ్ ఏఈ, మండల అభివృద్ధి అధికారి గురించి ఆరా తీశారు. అనంతరం అలీసాగర్ ఎత్తిపోతల వద్ద బ్రిడ్జిపై వర్షం నీరు నిలిచి ఉందని ఆ నీటిని రోడ్డు ప్రక్కన కాలువ తీసి నీరు కాలువలోకి వెళ్లేవిధంగా చూ డాలని ఉపాధిహామీ ఏపీఓ శ్రీవాణికి సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్న అధికారులు ఎల్లప్పుడూ మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, పీసీసీ డెలిగేట్ గంగా శంకర్, పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్లా రాంమోహన్, పార్టీ నాయకులు శంకర్ నాయు డు, బొబ్బిలి శ్రీనివాస్, సత్యనారాయణ, అధికారులు తదితరులు ఉన్నారు.

ఫకీరాబాద్‌లో గోశాల ప్రారంభం


ఫకీరాబాద్‌లో గోశాలను ప్రారంభిస్తున్న బీజేపీనాయకులు

నవీపేట,మే21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కోస్లీ పంచాయతీ పరిధిలోని ఫకీరాబాద్‌లో గురువారం హరే రామ గోశాలను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వీ.మోహన్ రెడ్డిలు ప్రారంభించారు. గోసేవ సమితి ఆధ్వర్యంలో గోశాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో నగేష్ స్వామి, సరిన్, వంశీమోహన్, శ్రీనివాస్ గౌడ్, ఆనంద్, శ్రీకాంత్, సందీప్, రాహుల్, సతీష్, రాజేందర్ గౌడ్, రాధ తదితరులు పాల్గొన్నారు.

వార్డులలోని సమస్యలను పరిష్కరించాలి

బోధన్‌రూరల్,మే21(ఆంధ్రజ్యోతి): వార్డులలోని సమస్యలను పరిష్కరించాలని పాన్‌గల్లీలో పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి బీజేపీ నాయకులు కందికట్ల శ్రీనివాస్ వినతిపత్రం అందించారు. వెంటనే ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్‌కు వార్డులలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు బీజేపీ నాయకులు, కాలనీవాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

నేత్రదానం మరొకరికి చూపును అందిస్తుంది

బోధన్‌రూరల్,మే21(ఆంధ్రజ్యోతి): కళ్లదానం మరొకరికి చూపును అందిస్తుందని లయన్స్ క్లబ్ ప్రతినిధులు బసవేశ్వర్ రావు అన్నారు. బుధవారం బోధన్‌కు చెందిన రమేష్(59)అనే వ్యక్తి బుధవారం తెల్లవారుజామున మృతి చెందగా అతని కుటుంబ సభ్యులు అతని కళ్లను దానం చేశారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళ్లదానం మరొకరికి చూపును అందిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

హబీబ్‌నగర్‌లో వ్యక్తిపై చాకుతో దాడి

నిజామాబాద్ అర్బన్, మే 21 (ఆంధ్రజ్యోతి):నగరంలోని 1వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తిపై చాకుతో దాడి చేసిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. షేక్ షహబాత్, అతని తమ్ముడు షేక్ అబ్రార్‌లు హబీబ్‌నగర్‌లో కిరాణాషాపు వద్ద నిలబడి ఉండగా కొంత మంది వెక్కిరించుకుంటూ వెళ్లగా ఎవరు మీరు అని అడడగా ఆ విషయాన్ని మనస్సులో పెట్టుకొని రాత్రి 9.30 సమయంలో హర్షత్ అనే వ్యక్తి చాకుతో షహబాత్‌ను పొడవగా తీవ్ర రక్తస్రావం అయినట్లు 1వ టౌన్ ఎస్‌హెచ్‌వో రఘుపతి తెలిపారు. గాయపడిన షహబాత్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఏర్గట్లలో విగ్రహ ప్రతిష్ఠాపన

ఏర్గట్ల,మే 21 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శివ పంచాయన సహిత హనుమాన్ దేవాలయ ప్రతిష్ట మహోత్సవంలో భాగంగా బుధవారం బాల్కొండ ఎమ్మెల్యే మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, రాష్ట్ర కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్‌లు హాజరై ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం నిర్వాహకులు ప్రముఖులను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కాగా గురువారం ఆలయం వద్ద అన్నదానం నిర్వహి స్తున్న ట్లు నిర్వాహకులు తెలిపారు. ఇట్టి కార్యాక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని స్వామి వారి కృపకు పాత్రులు కావాల ని కోరారు. ఈ కార్యక్ర మంలో బద్ధం వారి సంఘసభ్యులు,మాలాధారణ స్వాములు పాల్గొన్నారు.


ఎమ్మెల్యేకు జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

బదిలీపై వెళ్తున్న నాయబ్ తహసీల్దార్‌కు సన్మానం

నవీపేట,మే21(ఆంధ్రజ్యోతి): నవీపేట మండల రెవెన్యూ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్‌గా పని చేసిన తెలంగ్‌రావు నిర్మల్ జిల్లాకు బదిలీ అయ్యారు. బుధవారం మండల రెవెన్యూ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న నాయబ్ తహసీల్దార్ తెలంగ్ రావును తహసీల్దార్ వెంకట రమణతో పాటు కార్యాలయ సిబ్బంది, పలువురు ఉద్యోగులు శాలువ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. 15నెలల క్రితం జరిగిన క్రితం ఎన్నికల సమయంలో నిర్మల్ జిల్లా నుండి తెలంగ్ రావు నవీపేటకు బదిలీపై వచ్చారు. ఇదిలా ఉండగా నవీపేట నూతన నాయబ్ తహసీల్దార్‌గా నిర్మల్ జిల్లా నుండి రంజిత్ బదిలీపై రానున్నారు.

నాళేశ్వర్‌లో చెట్టుపై పడిన పిడుగు


పిడుగుపాటుకు గురైన చెట్టు

నవీపేట,మే21(ఆంధ్రజ్యోతి):మండలంలోని నాళేశ్వర్‌లో మంగళవారం రాత్రి చెట్టుపైన పిడుగు పడింది. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న చెట్టుపైన పిడుగు పడడంతో దాని కాండం కొంత భాగం దెబ్బతింది. ఈ సమయంలో అక్కడ ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఇదిలా ఉండగా బుధవారం మండలంలో 17.6 మిల్లీ మీటర్ల వర్షపాతం కురిసినట్లు నమోదైందని అధికారులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి


బైకు ఢీ కొట్టిన కారు దృశ్యం

ఎడపల్లి, మే21(ఆంధ్రజ్యోతి):ఎడపల్లి మండల కేంద్రంలోని బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మరణించినట్లు ఎడపల్లి ఎస్సై వంశీ కృష్ణారెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని శివాలయం వద్ద బోధన్-నిజామాబాద్ ప్రధాన రహదారిపై బైకుపై వస్తున్న నిమ్మగడ్డ రమేష్(60) అనే వ్యక్తి సరయు ఫంక్షన్ హాలువైపు యూటర్న్ తీసుకోవడంతో నిజామాబాద్ నుండి బోధన్ వైపు వెళుతున్న కారు ఢీ కొట్టడంతో రమేష్ తలకు తీవ్ర గాయాలు అయ్యాయని, గాయాలైన వ్యక్తిని అంబులెన్స్‌లో బోధన్ ఏరియా ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారని తెలిపారు. మృతుని భార్య శిరీష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని కారు నడిపిన వ్యక్తి రాజేష్‌పై కేసునమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

వాహనదారులు సరైన ధ్రువపత్రాలను కలిగి ఉండాలి : ఏసీపీ

● నాలుగు ఆటోలు, 80ద్విచక్ర వాహనాల స్వాధీనం
● సాటాపూర్‌లో కార్డన్ సెర్చ్

రెంజల్,మే21(ఆంధ్రజ్యోతి): వాహనదారులు సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని బోధన్ ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని సాటాపూర్ గ్రామంలో కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీసులు భారీగా మోహరించి గ్రామంలోని ప్రధాన వీధుల గుండా వాహనాలను తనిఖీ చేపట్టారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నామని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. వాహనాలు తనిఖీ నిర్వహించిన ఒక ఇంట్లో 45మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆయన అన్నారు. సాటాపూర్‌లో చేపట్టిన కార్డెన్ సెర్చ్‌లో నలుగురు సీఐలు, పది మంది ఎస్‌ఐలు, 80మంది సిబ్బందిచేత సీపీ సాయి చైతన్య ఆదేశాల మేరకు కమ్యూనిటి కాంట్రాక్ట్ ప్రోగ్రాం చేపట్టడం జరిగిందని ఏసీపీ తెలిపారు. ప్రతి ఒక్కరు తమకు సంబంధించిన వాహనాలకు సరైన ధ్రువపత్రాలతో పాటు ఆర్‌సీ, ఇన్సూరెన్స్ పత్రాలు కలిగి ఉండాలని లేని యెడల చట్టరీత్యా చర్యలు చేపడతామని అన్నారు. ఎవరైనా అనుమానంగా తిరిగితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వ్యక్తులను అనుమానస్పదంగా ఉండే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ప్రతి ఇంట్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామస్థులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలన్నారు. చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వవద్దని ఏదైనా ప్రమాదం సంభవిస్తే తల్లిదండ్రులపైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ విజయ్ బాబు, వెంకట నారాయణ, శ్రీకృష్ణ, రెంజల్ ఎస్సై చంద్రమోహన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ శ్రీనివాస్

పలు చోట్ల భారీ వర్షం

వేల్పూర్, మే 21(ఆంధ్రజ్యోతి): వేల్పూర్ మండలంలో బుధవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. భారీవర్షాలతో రాకపోకలకు అంతరాయం కలిగింది. రోడ్లపై ఉన్న ధాన్యంకుప్పలు తడిసి ముద్దయ్యాయి. మంగళవారం రాత్రి కూడా ఈదురు గాలులతో భారీ వర్షం కురిసింది.

భీమ్‌గల్‌రూరల్:భీమ్‌గల్ మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం తెల్లవారు జామున భారీవర్షం కురిసింది. 40 మిల్లీ లీటర్ల వర్షపాతం నమోదైనట్లు తహసీల్దార్ మహమ్మద్ షబ్బీర్ తెలిపారు. కురిసిన వర్షానికి ఎలాంటి ఆస్తినష్టం, ప్రాణనష్టం జరుగలేదని, శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉండవద్దని ప్రజలను కోరారు.

ఆర్మూర్ టౌన్:ఆర్మూర్ పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో బుధవారం భారీ వర్షం కురిసింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం ఉదయం వరకు ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో కల్లాలో ధాన్యంబస్తాలు తడిసిపోయాయి. పట్టణంలో కురిసిన వర్షాలకు పలు కాలనీలలో వర్షపునీరు రోడ్డుపై నిలిచాయి. 35వ వార్డులో చెట్టు రోడ్డుకు అడ్డంగా పడిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పట్టణంలోని దోబీఘాట్, పిప్రి రోడ్డు డిగ్రీ కాలేజీ మైదానంలో ఉన్న వరిధాన్యం బస్తాలు పూర్తిగా తడిసిపోయాయి. ధాన్యం కుప్పలు వేసి తాటిపత్రాలు కప్పినప్పటికి వీచిన ఈదురు గాలులకు తాటిపత్రాలు కొట్టుకుపోయి ధాన్యం పూర్తిగా తడిసిందన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ కొనుగోలు కేంద్రాలను పరిశీలించి ధాన్యం కొనుగోలును వేగవంతం చేసి బస్తాలను వెంటవెంటనే తరలించాలని ఆదేశించిన రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు.

రెంజల్: మండలంలో బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి పలు గ్రామాలలో రోడ్లు జలమయమయ్యాయి. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షంతో పలు గ్రామాలలో రాకపోకలు స్తంభించిపోయాయి. మండలంలోని తాడ్‌బిలోలి గ్రామంలో గాంధీ విగ్రహం నుండి హనుమాన్ మందిరం వైపు వెళ్లే దారి పూర్తిగా జలమయమైంది. దీంతో రాకపోకలకు ఇబ్బందులు కలిగాయి. బుధవారం కురిసిన వర్షానికి అక్కడక్కడ చెట్లు నేలకొరిగాయి. తొలకరి జల్లు కురియడంతో వాతావరణం చల్లబడడంతో రైతులు పంటల సాగు చేసేందుకు అనువుగా ఉండడంతో సంతోషం వ్యక్తం చేశారు.

కోటగిరి: కోటగిరి, పోతంగల్ మండలాల్లో బుధవారం రాత్రి ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురిసింది. కోటగిరి మండలంలో 31.8మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదు కాగా పోతంగల్ మండలంలో 17.6మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. భారీ వర్షానికి రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. పలు చోట్ల చెట్లు విరిగిపడి విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.


తాడ్‌బిలోలిలో జలమయమైన రోడ్లు

దేశానికి దశ దిశ నిర్దేశించిన నాయకుడు రాజీవ్ గాంధీ


కోటగిరిలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న కాంగ్రెస్ నాయకులు


రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న మానాల మోహన్‌రెడ్డి

కోటగిరి,మే21(ఆంధ్రజ్యోతి): కోటగిరి మండల కేంద్రంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి వేడుకలను బుధవారం కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ఆవరణలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్‌హన్మంతు, నాయకులు కొట్టం మనోహర్, షహీద్, భూమయ్య, అబ్బయ్య, ఆటో సాయిలు, తయ్యబ్ తదితరులు పాల్గొన్నారు.

కమ్మర్‌పల్లి: భారతదేశానికి దశా దిశా నిర్దేశించిన మహానాయకుడు స్వర్గీయ ప్రధాని రాజీవ్ గాంధీ అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి అన్నారు దివంగత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి సందర్భంగా బుధవారం కమ్మర్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ వద్ద గల ఆయన విగ్రహానికి పూ మాలలు వేసి ఘ నంగా నివాలులర్పించారు. మహనీయుడికి దేశప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఎప్పటికి రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సుంకెట బుచ్చన్న, సుంకెట రవి, కాంగ్రెస్ నాయకులు బుచ్చిమల్లయ్య, సల్లూరి గణేష్ గౌడ్, నిమ్మరాజేంద్ర ప్రసాద్, అజ్మత్‌హుస్సేన్ సింగిరెడ్డి శేఖర్, సుంకెట శ్రీనివాస్, వేములవాడ జగదీశ్, అజారోద్దీన్ దూలేర్ కిషన్ గౌడ్, సాయి పాల్గొన్నారు.

భీమ్‌గల్: పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీజిల్లా అధ్యక్షుడు మానాలమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాజీవ్ గాంధీవర్ధంతి నిర్వహించారు.ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు స్వామి, నర్సయ్య,రమేష్,అనంత్‌రావు,శ్రీనివాస్,సురేష్,నాగేంద్ర,మహేష్ పాల్గొన్నారు.

నిజామాబాద్‌అర్బన్:మాజీ ప్రధాన మంత్రిరాజీవ్‌గాంధీ 34వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా బుధవారం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సహకార బ్యాంకు అధ్యక్షుడు కుంట రమేష్‌రెడ్డి రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి సాంకేతికత పరిచయం చేశారని అన్నారు. గ్రామీణ విద్యాభివృద్ధి ప్రోత్సహించారని తెలిపారు.ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్‌అధ్యక్షుడు మానాలమోహన్‌రెడ్డి,కాంగ్రెస్‌నాయకులు పాల్గొన్నారు.

రైతులకు సరిపడా ఎరువులు అందుబాటులో ఉంచాలి


రాంపూర్‌లో ఎరువుల స్టాక్‌ను పరిశీలిస్తున్న తహసీల్దార్

కోటగిరి,మే21(ఆంధ్రజ్యోతి): ఖరీఫ్‌లో రైతులకు సరిపడ ఎరువులు అందుబాటులో ఉంచాలని కోటగిరి తహసీల్దార్ గంగాధర్ సూచించారు. కోటగిరి మండలంలోని కొత్తపల్లి సహకార సంఘం పరిధిలో గల కొత్తపల్లి, రాంపూర్ గోదాముల్లో ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఖరీఫ్‌లో రైతులకు యూరియా, డీఏపీ, పొటాష్, కాంప్లెక్స్ ఎరువులు సరిపడ అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని, నిబంధనలు పాటించాలని ఆయన పేర్కొన్నారు. ఆయన వెంట వ్యవసాయ అధికారి రాజు, విండో కార్యదర్శి కమలేష్ తదితరులున్నారు.

అనుమానాస్పదంగా మహిళ మృతి

ఆర్మూర్ టౌన్, మే 21(ఆంధ్రజ్యోతి): ఆర్మూర్ పట్టణంలోని వడ్డెర కాలనీ లో మక్కల పూజ అలియాస్ మమత(24) అనే మహిళ అనుమానా స్పదంగా మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. జక్రాన్‌పల్లి మండలం తొర్లికొండ గ్రామానికి చెందిన పూజ ఆర్మూర్ పట్టణానికి చెందిన సాయితో ఏడేళ్ల క్రితం వివాహం జరిగింది. వీరికి ఐదేండ్ల కూతురు, రెండు నెలల కుమారుడు ఉన్నాడు. గత కొన్నేళ్లుగా సాయి విదేశాలకు వెళ్లివస్తున్నాడు. ఇటీవల ఇంటికి వచ్చిన సాయి నెల రోజుల క్రితం విదేశాలకు వెళ్లాడు. అప్పటి నుంచి అత్త నర్సవ్వ, ఆడబిడ్డ శైలజతో గొడవలు జరుగుతున్నాయి. అందులో భాగంగా మంగళవారం సాయంత్రం రాత్రి గొడవ జరుగగా అత్త ఆడబిడ్డ కలిసి పూజపై దాడిచేశారు. బుధవారం ఉదయం పూజ గదిలో నుండి బయటకు రాకపోవడంతో కూతురు, అత్తనర్సవ్వ స్థానికుల సాయంతో తలు పులు పగులగొట్టి పూజను ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. పూజ మృతికి అత్తింటివారే కారణమని వారిపై పూజ బంధువులు దాడికి యత్నించగా సంఘటన స్థలానికి చేరిన పోలీసులు నచ్చజెప్పారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్‌వో సత్యనారాయణ తెలిపారు.


మృతిచెందిన పూజ

ఉద్యోగుల హక్కుల సాధనకు కృషి చేస్తాం



మాట్లాడుతున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు

ఆర్మూర్ రూరల్, మే 21(ఆంధ్రజ్యోతి): ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి హక్కుల సాధనకు కృషి చేస్తామని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్‌జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్‌కుమార్, టీఎన్జీవో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ అన్నారు. బుధవారం ఆర్మూర్‌లోని యూనిట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్ మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ముజీబ్ నేతృత్వంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలపై నిరంతరం స్పందిస్తు ఉద్యోగులు పెండింగ్ సమస్యలపై ఉద్యమ కార్యచరణ ఇదివరకే ప్రకటించినప్పటికి దయాది దేశాలమధ్య ఏర్పడ్డ పరిస్థితుల కారణంగా మార్పులు జరుగుతున్నాయన్నారు. ఏ శాఖలోనైనా సమస్యలు ఉంటే తమదృష్టికి తీసుకురావాలని మనమందరం సంఘటితమై ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు శశికాంత్‌రెడ్డి, విశాల్, పోల శ్రీనివాస్, అతిక్, జాఫర్ హుసెన్, దినేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇనాయత్‌నగర్‌లో యువకుడి బలవన్మరణం

కమ్మర్‌పల్లి, మే 21: (ఆంధ్రజ్యోతి) పెళ్లి సంబంధాలు కుదరడంలేని మనస్తాపానికి గురైన మండలంలోని ఇనాయత్ నగర్ గ్రామానికి చెందిన జక్కుల రాజ్‌కుమార్ (23) అనే యువకుడు బలవన్మరణాకి పాల్పడినట్లు కమ్మర్‌పల్లి ఎస్సై అనిల్‌రెడ్డి తెలిపారు. మంగళవారం సాయంత్రం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో పొలాలలో చల్లే గడ్డి మందు సేవించగా ఇరుగు పొరుగువారు గమనినించి ఆయనను చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందు తూ.. బుధవారం ఉదయం మరణించినట్లు తెలిపారు. తండ్రి రాజన్న ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.


మృతి చెందిన జక్కుల రాజ్‌కుమార్



బహుమతులు అందుకుంటున్న దృశ్యం

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలో ఛాంపియన్‌గా నిలిచిన బాలుర జట్టు

సుభాష్‌నగర్, మే 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర సాఫ్ట్‌బాల్ పోటీలో జిల్లా జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఈనెల 19 నుంచి 21 వరకు టీజీఆర్‌ఎస్ తూప్రాన్ పాఠశాల క్రీడామైదానంలో జరిగిన 11వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలుర సాఫ్ట్‌బాల్ పోటీలో ఫైనల్ పోటీలో మెదక్ జిల్లా జట్టుపై తలపడి 6-1 పరుగుల తేడాతో విజయం సాధించి జిల్లా జట్టు బంగారు పతకం సాధించింది. బంగారు పతకం సాధించడం పట్ల సాఫ్ట్ బాల్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు ప్రభాకర్‌రెడ్డి, గంగా మోహన్‌లు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ఉత్తమ పిక్చర్‌గా చందు ప్రత్యేక బహుమతిని అందుకున్నారు. జిల్లా జట్టుకు కోచ్ మేనేజర్లుగా నరేష్, వినయ్, తిరుపతిలు వ్యవహరించారు.

వర్సిటీలో తెలుగు అధ్యాపకుల వార్షిక సదస్సు



టీయూ సదస్సులో పాల్గొన్న అధ్యాపకులు

డిచ్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ విశ్వవిద్యాలయంలో బుధవారం తెలుగుశాఖ అధ్యాపకుల వార్షిక సదస్సు సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాలలో విభాగాధిపతి లక్ష్మణ చక్రవర్తి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో మాతృభాషా తెలుగుగా ఉన్న తెలంగాణలో తెలుగు భాషకు అన్ని భాషల స్థాయిలో తప్పకుండా ప్రాధాన్యత ఇవ్వాలని సమావేశంలో కళాశాలల అధ్యాపకులు అభిప్రాయ పడ్డారు. డిగ్రీ కళాశాలల్లో ఇప్పటి వరకు ద్వితీయ భాషగా తెలుగు మూడు సంవత్సరాలుగా కొనసాగుతుందని వచ్చే విద్యా సంవత్సరం నుంచి రెండు సంవత్సరాలకు తగ్గించి 12 క్రెడిట్స్ పరిమితం చేయాలని ఉన్నత విద్యామండలి అధ్యక్షుడు ఇటీవల జరిగిన ఆన్‌లైన్ సమావేశంలో నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఖండించారు. డిగ్రీ స్థాయిలో తెలుగు సబ్జెక్టును కోర్ సబ్జెక్టుగా కొనసాగించాలని వారు పేర్కొన్నారు.

గ్రంథాలయాన్ని సందర్శించిన చైర్మన్



పరిసరాలను పరిశీలిస్తున్న గ్రంథాలయాల సంస్థ చైర్మన్

బోధన్‌రూరల్, మే21 (ఆంధ్రజ్యోతి): బోధన్ గ్రంథాలయాన్ని గ్రంథాలయాల సంస్థ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో పాఠకులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. గ్రంథాలయంలో పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు అని పోటీ పరీక్షలకు కావాల్సిన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయన్నారు. నిరుద్యోగ యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తలారి నవీన్, గ్రంథపాలకులున్నారు.

నిర్మించిన మూడేళ్లకే గోడలకు పగుళ్లు

● అస్తవ్యస్తంగా మారిన నూతన కలెక్టరేట్ నిర్వహణ ● గోడలకు పెచ్చులు ఊడి, ఊడిన సీలింగ్


ఆంధ్రజ్యోతి పరిశీలన



కలెక్టరేట్‌లో ఎండిపోయిన మొక్కలు



నూతన కలెక్టరేట్ 1వ అంతస్తు, 2వ అంతస్తులో ఊడిపోయిన సీలింగ్



బాత్‌రూమ్‌లో గోడలకు పగుళ్లు





పెచ్చులూడిన గోడలు

నిజామాబాద్ అర్బన్, మే 21 (ఆంధ్రజ్యోతి): ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల సేవలు అన్నీ ఒకేచోట ఉండేలా గత ప్రభుత్వ హయాంలో 44 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించిన నూతన కలెక్టరేట్ ప్రాంగణం నిర్వహణ లోపం కారణంగా అప్పుడే గోడలకు పెచ్చులు ఊడి, సీలింగ్ ఊడిపోయి పాత భవనాన్ని తలపిస్తుంది. 2017లో నూతన సమీకృత కలెక్టరేట్‌కు శంకుస్థాపన చేయగా 2022 సెప్టెంబర్‌లో మాజీ సీఎం కేసీఆర్ నూతన భవనాన్ని ప్రారంభించారు. అప్పటి నుంచి ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే చోట తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. ఇంకా మూడేళ్ల కాక ముందే నూతన కలెక్టరేట్ నిర్వహణ లోపంతో అస్తవ్యస్తంగా మారింది. గార్డెన్‌లో చెట్లు ఎండిపోయి కనిపిస్తున్నాయి. బాత్‌రూమ్‌లలో గోడలకు పగుళ్లు రాగ చిన్న చిన్న మరమ్మతులు చేశారు. 1వ అంతస్తు సివిల్ సప్లై కార్పొరేషన్ కార్యాలయం వద్ద, 2వ అంతస్తు వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం వద్ద సీలింగ్ పూర్తిగా ఊడి పోయి పాత భవనాన్ని తలపిస్తుంది. కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన భవనం మూడేళ్లకే ఇలా పెచ్చులు ఊడి, సీలింగ్ ఊడిపోయి పగుళ్లు వచ్చి పాత భవనాన్ని తలపిస్తుండటంతో కార్యాలయ సిబ్బంది ముక్కున వేలేసుకుంటున్నారు. కలెక్టరేట్ నిర్వహణ బాధ్యత కాంట్రాక్టరే చూసుకోవాల్సి ఉండగా అధికారులు సైతం నిర్వహణను పట్టించుకోవడం లేదు. కేవలం క్లీనింగ్ మాత్ర మే ఏజెన్సీ ద్వారా నిర్వహిస్తున్నారు. కోట్లాది రూపాయలతో నిర్మించిన భవనాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి భవనానికి రిపేర్‌లు చేయిస్తే బాగుంటుంది.

బోధన్‌లో భారీ వర్షం

బోధన్‌రూరల్, మే 21(ఆంధ్రజ్యోతి): బోధన్ డివిజన్‌లో బుధవారం తెల్లవారుజాము నుండి వర్షం కురుస్తూనే ఉంది. ఈదురు గాలులతో కురుస్తున్న వర్షం కురుస్తుంది. రుద్రూరులో 52.2మిల్లి మీటర్ల అత్యధిక వర్షపాతం నమోదైంది. అలాగే ఎడపల్లిలో 39మిల్లి మీటర్లు, చందూర్‌లో 37.2మిల్లి మీటర్లు, మోస్రాలో 30మిల్లి మీటర్లు, వర్నిలో 29.2మిల్లి మీటర్లు, కోటగిరిలో 31.8మిల్లి మీటర్లు, బోధన్‌లో 21.8మిల్లి మీటర్లు, రెంజల్‌లో 13.6మిల్లి మీటర్ల వర్షాపాతం నమోదైంది. ఉదయం నుండి కురుస్తున్న వర్షాలకు రోడ్లన్ని జలపాతం అయ్యాయి. శర్బత్ కెనాల్ తదితర ప్రాంతాలలో డ్రైనేజీ నుంచి రోడ్లపైకి పొంగిపొర్లింది. వెంటనే మున్సిపల్ సిబ్బంది వర్షపు నీరు నిల్వ ఉండకుండా జేసీబీతో శర్బత్ కెనాల్ కాల్వను శుభ్రం చేయించారు.

కమ్మర్‌పల్లి లో తడిసి ముద్దైన వరి ధాన్యం



కమ్మర్‌పల్లిలో వరి కుప్పల చుట్టూ చేరిన వర్షపు నీరు

కమ్మర్‌పల్లి: మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచి వర్షం కురుస్తునే ఉంది. సాయంత్రం సైతం వర్షం కురవడంతో కల్లాలవద్ద కుప్పలుగా పోసిన వరిధాన్యం, నువ్వులు, సజ్జలు తడిసి ముద్దైనట్లు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు సుమారు 5 నఫుండి 6 సెంటీమీర్ల వర్షం కురిసినట్లు అంజనాలు వేస్తున్నారు. ఉదయం కురిసిన వర్షనికి తడిసిన కుప్పలను ఆరబెట్టుకున్నప రైతులు సాయంత్రం అనుకోకుండా వర్షం రావడంతో కుప్పలవద్దకు పరుగులు తీశారు అయినా కుప్పలు చట్టు వర్షపునీరు నిలిచి కుప్పలు తడిసినట్లు రైతులు చెబుతున్నారు. గత నెలరోజులగా వరి బాగా ఎండి కల్లాలవద్ద కుప్పలుగా పోసిన వరి తడిసి పోయిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులను ప్రభత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

ఆదిలాబాద్ నుంచి ఆలంపురం వరకు పెద్దమ్మ ఆలయాలు

● రాష్ట్రంలో 80 శాతం మత్స్య సహకార సొసైటీలలో ముదిరాజ్‌లే ● కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లను బీసీ డీ నుంచి ఏలోకి మార్చాలి
● శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్



పర్మల్లలో మాట్లాడుతున్న శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

లింగంపేట, మే 21 (ఆంధ్రజ్యోతి): ముదిరాజ్‌లు ఆదిలాబాద్ నుంచి ఆలంపురం వరకు గ్రామ గ్రామాన పెద్దమ్మ ఆలయాల నిర్మాణం చేపట్టారని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. ఆయన బుధవారం లింగంపేట మండలంలోని పర్మల్ల గ్రామంలో నిర్మించిన పెద్దమ్మ విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్రంలో పెద్దమ్మ ఆలయాల నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలియజేశారు. ముదిరాజ్‌లు పెద్ద మ్మ ఆలయ నిర్మాణంతో పాటు ముదిరాజ్‌ల సంస్కృతిని చాటేలా వారం రోజుల పాటు అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేయాలన్నారు. రాష్ట్రంలో 80 శాతం మత్స్య సహకార సొసైటీలలో ముదిరాజ్‌లే ఉన్నారని ఆయన తెలియజేశారు. కామారెడ్డి జిల్లాలో అనేక గ్రామాల్లో ముదిరాజ్‌ల సొసైటీలు ఏర్పాటు చేశామని ఆయన అన్నారు. రాష్ట్రంలో ఎల్లారెడ్డి నియోజకవర్గంలో స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో 60మంది ముదిరాజ్‌లు గెలుపొందడం అభినందనీయమని, ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదుగుతున్నారనడానికి ఇది నిదర్శనమని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని ఆయన కోరారు. ప్రభుత్వం బీసీ డిక్లరేషన్‌ను అమలు చేసి ముదిరాజ్‌లు బీసీ డీ నుంచి బీసీ ఏలోకి మార్చాలని ఆయన అన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం ముదిరాజ్‌లకు అవకాశం ఇ వ్వాలని ఆయా పార్టీల నాయకులను కోరారు. పెద్దమ్మ ఆలయ అభివృద్ధికి రూ. 10 లక్షల విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్, ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్, మాజీ ఎమ్మెల్యే సు రేందర్, తెలంగాణ జనసమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్, ఎ ల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు విఠల్, లింగంపేట మండల అధ్య క్షుడు సాయికుమార్, పర్మల్ల గ్రామ ముదిరాజ్‌లు ఈర్ల శ్రీనివాస్, బద్ద లక్ష్మ య్య, చంద్రబాబు, సాయికుమార్, సంగమేశ్వర్‌లతో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన ముదిరాజ్‌లు ఉన్నారు.

కనీస సౌకర్యాలు లేని కళాశాల

● ఇదీ నిజాంసాగర్ కస్తూర్బా కళాశాల హాస్టల్ దుస్థితి
● చలనం లేని పాలకులు, అధికారులు



నిజాంసాగర్ కస్తూర్బా కళాశాల ఇదే ..

నిజాంసాగర్, మే 21 (ఆంధ్రజ్యోతి): నిజాంసాగర్ క స్తూర్బా జూనియర్ కళాశాల హాస్టల్‌లో కనీస సౌకర్యాలు కనుమరుగయ్యాయి. కోటి 40 లక్షల రూపాయల వ్యయంతో 2019లో కస్తూర్బా విద్యాలయ జూనియర్ కళాశాల హాస్టల్ నిర్మాణం రెండు అంతస్తులుగా నిర్మాణం చేశారు. కాని నిధులు సరిపడక పోవడంతో భవన నిర్మాణం చేపట్టి రంగులు వేశారు. విద్యార్థినులకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆలోచన జిల్లా యంత్రాంగానికి ప్రజా ప్రతినిధులకు లేకపోవడం పట్ల సర్వత్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి. ఈ కళాశాలకు కేవలం తలుపులు, ఫ్లోరింగ్ పనులు చేపట్టారు. మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మాణం చేసిన ప్పటికీ మరుగుదొడ్లలో ఫ్లోరింగ్ పనులు చేపట్టలేకపోయారు. కళా శాల హాస్టల్ రెండు అంతస్తులు నిర్మాణం చేసినప్పటికీ గదులకు కిటికీలు బిగించకపోవడంతో రాత్రి వేళలో దోమలు ఉండడంతో విద్యార్థినులకు మలేరియా జ్వరాలు వ్యాపించిన సంఘటనలు ఉన్నప్పటికీ అధికారులు పట్టినట్టుగా వివరిస్తూ ఉన్నారు. కళాశాల హాస్టల్ భవనాలు నిర్మాణం చేసిన అసం పూర్తిగా మిగిలి పోయిన భవనంలోని అరకొర వసతుల మధ్యన విద్యాభ్యాసం కొన సాగుతూనే ఉంది. రాత్రి వేళలో విద్యార్థినులు పడుకోవాలంటే భయపడుతూ ఉన్నారు. పక్కనే ఉన్న కస్తూర్బా గాంధీ విద్యాలయంలో తలదాచుకుంటున్నారు తప్ప ఆ విద్యా లయంలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థినిలు అనేక పాటలు పడుతూనే ఉన్నారు. ఈ పాఠశాలకు ప్రభుత్వం సరిపడా నిధులు మంజూరు చేయకపోవడంతోని హాస్టల్ కళాశాల నిర్మాణం పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయని పనులు చేపట్టిన కాంట్రాక్టర్ వాపోయారు. కళాశాలలో దాదాపు 150 మంది విద్యార్థినిలు విద్యాభ్యాసం చేస్తూ ఉంటారు. అధికారులు, పాలకులు ఏ కళాశాలపై దృష్టి సారించకపోవడం వల్ల ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా మారింది. మరో పక్షం రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం అవుతుండటంతో ఈ విద్యా సంవత్సరం అయినా కస్తూర్బా కళాశాల హాస్టల్లో మౌలిక సదుపాయాలు ఏర్పా టు అయిన అనేది ప్రశ్నార్థకమే. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు స్పందించి కళా శాలలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులన్నిటిని పూర్తి చేయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఆంధ్రజ్యోతి ఫోకస్



ధర్మారావుపేట నుంచి లింగంపల్లికి వెళ్లే రోడ్డు



అమర్లబండ నుంచి కాళోజీవాడకు వెళ్లే రోడ్డు

గ్రామాల మధ్య.. లింకురోడ్లు బాగుపడేదెన్నడో..!?

● లింకు రోడ్లు బాగలేక 10 కిలోమీటర్ల మేర అదనపు ప్రయాణం ● ప్రభుత్వం పట్టించుకుంటేనే రైతులకు, ప్రయాణికులకు మేలు

సదాశివనగర్, మే 21 (ఆంధ్రజ్యోతి): గ్రామాల మధ్య లింకురోడ్ల అభివృద్ధికి నోచుకోకపోవడంతో ప్రజలు, రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటుమని గ్రామీణ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. నా యకు లు ఎన్నికల సమయంలో ఇది చేస్తాం, అది చేస్తాం అంటూ వాగ్దానా లు ఇవ్వడం తప్ప వాటి గురించి మర్చి పోవడంతో సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న పరస్థితి దాపురించింది. మండలంలోని భూంపల్లి నుంచి ఉత్త నూర్ వరకు ధర్మారావుపేట నుంచి లింగంపల్లి వరకు, అమర్ల బండనుంచి కాళోజీవాడి వరకు, పద్మాజీవాడి నుంచి తుక్కోజీ వాడి వరకు ఉన్న లింకురోడ్లు బాగుపడకపోవడంతో వర్షా రాలం ఆయా గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడ టమే కాకుండా అనేక సందర్భాల్లో రాకపోకలు నిలిచిపోతున్నా యని ప్రజలు వాపోతున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత గ్రామాలకు మహర్దశ వస్తుం దనుకున్న ప్రజలకు, రైతులకు ఇలాంటి రోడ్లను చూ స్తే అభివృద్ధి ఎక్కడ జరుగుతుందోనన్న సందేహ ప్రతివ్యక్తిలో కలుగు తుంది.

ఇబ్బందులు ఇలా

భూంపల్లి ఉత్తునూర్ గ్రామాల మధ్య వాగు ప్రవహిస్తుం డ టంతో వర్షాకాలం ఆయాగ్రామాలకు వెళ్లాలన్న తుక్కోజీవాడి మీదుగా భూంపల్లి వెళ్లాల్సి వస్తుందని దింతో 8కిలోమీటర్ల దూరం పెరుగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ధర్మారావుపేట నుంచి లింగం పల్లి వెళ్లాలన్న వర్షాకాలంలో మూడేగాం మీదుగా 10కిలోమీటర్ల దురాభారం పెరిగి రైతులతో పాటుగా ప్రయాణీకులు కూడా ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పద్మాజీ వాడి ఎక్స్‌రోడ్డు నుండి తుక్కో జీవాడి గ్రామానికి వెళ్లాలన్న దగ్గి మీదుగా వెళ్లాల్సి రావడంతో 9కిలోమీటర్ల దూరబారం పెరిగి ఆర్థికంగా కూడా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి రోడ్లను సత్వరమే బాగుచేస్తే ప్రజలతో పాటుగా రైతులకు అనేక మేలు జరుగుతుందని అంటున్నారు.

రైతుల ఇబ్బందులు ఇలా..

అన్నిగ్రామాలకు శివారు గ్రామాల్లో వ్యవసాయభూములు ఉండటంతో రైతులు నిత్యం పోలాలకు వెళాల్సిన పరిస్థితి ఉంటుంది. లింకురోడ్లు సక్రమంగా లేకపోవడంతో రైతులకు వర్షాకాలం ఎలా వెళ్లాలో తోచక కొన్నిసందర్భాలలో దే వునిమీద భారం వేయ్యడం తప్ప ఏవిచేయలేని పరిస్థితి ఏర్పడుతుంది. భూంపల్లి వాగుపైన బ్రిడ్జి లేకపోవడంతో వాగు అవతలి వైపు వ్యవసాయ భూములున్న రైతులు ఎరువులు వేయడానికి వెళ్లాలంటే తుక్కోజీవాడి మీదుగా ఉత్తునూరు వెపు వెళ్లి వ్యవసాయ భూములకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ధర్మారావు పేట్ రైతులు లింగంపల్లి శివారులో కొన్నివ్యవసాయ భూములు కలిగిఉండటంతో వర్షాకాలం వ్యవసాయ భూమి లకు ఎరువులు తీసుకోని వెళ్లాలన్న రోడ్డు బాగలేకపోవడంతో ఎడ్లబండ్ల ఎరువు బస్తాలను వేసుకుని దేవుడి మీద బారం వేసి వాగు దాటుతూ వ్యవ సాయ భూములకు వెళ్లాడానికి రైతులు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. మట్టి దారులు బాగాలేక తిరిగి రావడంతో ఇంధన చార్జీలు బారం కావడం దూరప్రయాణంతో అనేక ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందని వాపోతున్నారు. ప్రభుత్వం చెప్పుడు మాటలు కంటే ఇలాంటి సమస్యలను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ రోడ్లను, లింకు రోడ్లను బాగు చేస్తే అందరికి న్యాయం జరుగుతుందని ప్రజలు కోరుతున్నారు.

● లింకు రోడ్లతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయి

అలకొండ చిన్నఆంజనేయులు, ధర్మారావుపేట్



గ్రామాల్లో ఉన్న లింకు రోడ్లపై ప్రభుత్వం దృష్టి సారించి లింకు రోడ్లను బాగుచేస్తే రైతులకు అనేక మేలు జరుగుతుంది. లింకు రోడ్లు బాగు చేస్తే వ్యవసాయ భూములకు వెళ్లడానికి సులువుగా ఉండి వ్యవసాయ పనులు సకాలంలో చేసుకోవడానికి వీలుంటుంది. ఇరు గ్రామాల మధ్య సంబంధాలు లింకు రోడ్ల వల్ల పెరిగి వ్య వసాయ విశేషాలు ఒకరినొకరు తెలుసుకునే అవకాశం ఉంటుంది. అధికారులు, నాయకులు స్పందించి లింగు రోడ్లను బాగు చేయ్యడంతో పాటుగా అవసరం ఉన్నచోట బ్రిడ్జిలను నిర్మించాలి.

నేటి నుంచి ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు

● హాజరుకానున్న 18,837 మంది విద్యార్థులు

● జిల్లా వ్యాప్తంగా 36 పరీక్ష కేంద్రాల ఏర్పాటు

నిజామాబాద్ అర్బన్, మే 21 (ఆంధ్రజ్యోతి): ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా 18,837 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ఇందుకోసం 36 పరీక్ష కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు డీఐఈవో రవి కుమార్ తెలిపారు. ఉదయం 9 నుంచి 12గంటల వరకు మొదటి సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30ల వరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు నిర్వహించనున్నారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 10,095 మంది, వొకేషనల్ విద్యార్థులు 1420 మంది మొత్తం 11,515 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 6,456 మంది, వొకేషనల్ విద్యార్థులు 866 మంది మొత్తం 7,322 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల కోసం 15 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 1 ఎయిడెడ్, 3 సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలు, 3 మోడల్ స్కూల్స్ 14 ప్రైవేటు కళాశాలలను పరీక్షా కేంద్రాలకు ఎంపిక చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు సిట్టింగ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. పరీక్షల నిర్వాహణ కమిటీతో పాటు 2 ఫ్లయింగ్ స్క్వాడ్, 6 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. పరీక్షల సమయాలకు అనుగుణంగా ఆర్టీసీ బస్సులు, పరీక్షల సమయంలో నిరంతరం విద్యుత్ ఉండేలా చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు ఉండేలా ఏర్పాట్లు చేశారు.

6వ టౌన్ పరిధిలో రెండిళ్లలో చోరీ

నిజామాబాద్ అర్బన్, మే 21 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 6వ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం రాత్రి రెండిళ్లలో చోరీ జరిగింది. ధర్మపురి హిల్స్, రంజని బాబా దర్గా ప్రాంతంలో షేక్ వసీమ్ అనే వ్యక్తి ఇంట్లో చోరీ జరిగింది. బంధువుల ఇళ్లలో జరిగిన వివాహానికి వెళ్లి ఇంటికి వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించారు. వసీం ఇంట్లో 3లక్షల వరకు నగదు, ఇతర సామాగ్రి చోరీకి గురైంది. అదే ప్రాంతంలోని హమాలీ కాలనీకి చెందిన షేక్ సల్మాన్ ఇంట్లో కూడా చోరీకి దొంగలు ప్రయత్నించారు. ఇంటికి వేసిన తాళం తీసి దొంగతనానికి పాల్పడగా ఇంట్లో ఏమీ లేకపోవడంతో ఎలాంటి సొత్తు చోరీకి గురికాలేదని బాధితుడు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు 6వ టౌన్ ఎస్సై వెంకట్రావు తెలిపారు.

24న సారంగపూర్ హనుమాన్

దేవాలయం వేలం పాట

నిజామాబాద్ కల్చరల్, మే 21 (ఆంధ్రజ్యోతి):దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోని సారంగపూర్ హనుమాన్ దేవాలయానికి సంబంధించిన పూజాసామాగ్రి వేలంపాటను ఈనెల 24వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో పిట్‌పర్సన్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. రెండు సంవత్సరాల పాటు కొబ్బరికాయలు, పూజాసామాగ్రి లీజ్ వేలం పాట ద్వారా అమ్ముకోవడానికి అర్హులైన వారి నుంచి టెండర్లు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. శ్రావణమాసం నెలరోజుల పాటు వాహనాల పార్కింగ్ లీజ్ ఉంటుందని అన్నారు. వ్యాపారస్తులు, భక్తులు, ప్రజలు ఈ వేలంపాట ద్వారా టెండర్‌ను దక్కించుకోవాలని సూచించారు. టెండర్లో పాల్గొనేవారు 10వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని అదేవిధంగా వాహన పార్కింగ్ లీజ్ వేలంపాటలో పాల్గొనేవారు 5వేల రూపాయలు డిపాజిట్ చెల్లించాలని తెలిపారు. ఆలయ ప్రాంగణంలో 24న ఉదయం వేలం పాట ఉంటుందని వ్యాపారస్తులు వేలంపాటలో పాల్గొనాలని సూచించారు.

గృహ నిర్మాణ కార్మికులు అందరూ ప్రభుత్వ గుర్తింపు కార్డులు తీసుకోవాలి

నిజామాబాద్ లీగల్, మే 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గృహ నిర్మాణ పనులు చేసే కార్మికులు అందరు ప్రభుత్వ గుర్తింపు కార్డులు తీసుకోవాలని ఎక్సైజ్ న్యాయాధికారి హరికుమార్ బుధవారం నాడు జిల్లా న్యాయ సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం ఇస్తున్న ప్రతి సంక్షేమ ఫలాలను అందరికి అందలి అంటే గుర్తింపు కార్డు తప్పని సరి అని అన్నారు వారు ఎలా కార్డు మంజూరు చేసుకోవాలి అన్న అంశంపై లేబర్ అధికారి యోహాన్ తెలియచేసారు ఈ కార్యక్రమంలో బార్ కౌన్సిల్ సభ్యులు రాజేందర్‌రెడ్డి బార్ కార్యదర్శి మాణిక్ రాజు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ చీఫ్ రాజుకుమార్ సుబేదార్ న్యాయ సేవసంస్థ సిబ్బంది, మరియు కార్మికులు తది తరులు పాల్గొన్నారు

సిరికొండలో విషాదఛాయలు



రాజశేఖర్‌గౌడ్(ఫైల్)

సిరికొండ మే 21 (ఆంధ్రజ్యోతి) వారం రోజుల్లో దుబాయి వెళ్లే చేపూర్ రాజశేఖర్ గౌడ్(సుమారు 25) బుధవారం సాయంత్రం ప్రమాదవశాత్తు రామడుగు ప్రాజెక్టులో పడి మరణించడంతో సిరికొండలో విషాద చాయలు నెలకొన్నాయి. సిరికొండ గ్రామానికి చెందిన చేపూర్ అరుణ- స్వర్గీయ నాగేష్‌గౌడ్ దంపతుల మొదటి కుమారుడు రాజశేఖర్ గౌడ్ తన మిత్రులతో కలిసి ధర్పల్లి మండలం రామడుగు ప్రాజెక్టులో ప్రమాద వశాత్తు మరణించడం కుటుంబ సభ్యులనే మిత్రులు,గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు.బతుకు దెరువు కోసం గల్ఫ్ దేశం వెళ్లి నెల రోజుల క్రితం సిరికొండకు వచ్చిన రాజశేఖర్‌గౌడ్ మిత్రులతో సరదాగా గడుపుతున్నాడు బుధవారం మధ్యాహ్నం వరకు సిరికొండలోనే మిత్రులతో గడిపిన రాజశేఖర్ సాయంత్రం రెండున్నర మూడు గంటల సమయంతో మిత్రులతో కలిసి రామడుగు ప్రాజెక్టు వద్దకు చేపలు పట్టడానికి వెళ్లారని చెపుతున్నారు. మరికొందరేమో మత్తడిపై నడుస్తుండగా ప్రాజెక్టులోకి జారిపడి చనిపోయినట్లు ఇంకొందరు చెపుతున్నారు.ఏదిఏమైన మరో వారం పది రోజుల్లో అరబ్ దేశం వెళ్లాల్సిన యువకుడు అకస్మత్తుగా ప్రాజెక్టులో పడి మృత్యువాత పడడం అందరి హృదయాలను కలిచి వేస్తుంది. తల్లి అరుణ, తమ్ముడు, ఆయన కుటుం బ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. పెద్దనాన్న రాజగౌడ్ నానమ్మ, పెద్దమ్మ వారి అన్నదమ్ములు, దయాదుల్లో విషాదచాయలు నెలకొన్నాయి.

అభ్యాసన సామర్థ్యాల సాధనకు కృషి చేయాలి

● ఎంఈవో రమేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈవో

ధర్పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి): ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాల సాధన కోసం కృషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి రమేష్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోగల విద్యావనరుల కేంద్రంలో ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల నూతన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి ఎంఈవో మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలు పర్చాలని సూచించారు. సరైన బోధన పరికరాలను వినియోగించి బోధన అభ్యాసన ప్రక్రియలు జరపాలన్నారు. విద్యార్థులకు నూతన విద్యావిధానాన్ని అందించాలని ఆయన పేర్కొన్నా రు. ఈ కార్యక్రమంలో మండల రిసోర్స్‌పర్సన్‌లు నరేష్, రాజారెడ్డి, సతీష్, గంగాధర్, శ్రీనివాస్, ప్రసన్న, వెంకటరాజు, మండల ఉపాధ్యాయులు ఉన్నారు

ప్రజల గుండెల్లో రాజీవ్‌గాంధీ చిరస్థాయిగా నిలిచి ఉంటారు



రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న సుదర్శన్‌రెడ్డి



రక్తదానం చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

● బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

నిజామాబాద్ అర్బన్, మే 21 (ఆంధ్రజ్యోతి): దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా రాజీవ్ గాంధీ నిలిచి ఉంటాడని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం భారత రత్నా స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ భవన్‌లో ఆయన చిత్రపటానికి బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అదేవిధంగా వినాయక్ నగర లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ యువతకు 18 ఏళ్ల వయసులో ఓటు హక్కు కల్పించి యువతను రాజకీయాలలో చురుగ్గా పాల్గొనేలా చేసిన సంస్కరణకర్త రాజీవ్‌గాంధీ అని ఐటీ రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చి దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికిన పాలన దక్షకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహేర్ బిన్ హందాన్, డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతరెడ్డి రాజారెడ్డి, మాజీ పీసీసీ కార్యదర్శి రామ్ భూపాల్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు గోపి, రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి వేణు రాజ్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు నరేందర్ గౌడ్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, మాజీ యూత్ కాంగ్రెస్ పార్లమెంట్ అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, సుభాష్ జాదవ్, సలీం, అవిన్, సంగెం సాయిలు, యెండల కిషన్, నికిల్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం..

మహోన్నత దార్శనికుడు రాజీవ్ గాంధీ అని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు విపుల్ గౌడ్ అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీలో రక్తదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విపుల్ గౌడ్‌తో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అనుపాల్ కిరణ్, జిల్లా ప్రధాన కార్యదర్శిలు ఆదిత్య పాటిల్, నరేందర్ గౌడ్, రషీద్, రూరల్ అసెంబ్లీ అధ్యక్షుడు మహీందర్, పట్టణ ఉపాధ్యక్షులు శుభం, అర్మూర్ సృజన్, నాయీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను త్వరితగతిన పూర్తిచేసుకోవాలి



ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోస్తున్న అధికారులు

మోపాల్, మే 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆయా గ్రామాల్లో మంజూరైన ఇందిరమ్మ ఇళ్లకు బుధవారం అధికారులు, ప్రజాప్రతినిధులు ముగ్గులు పోశారు. మంజూరైన ఇళ్లను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముప్ప గంగారెడ్డి లబ్ధిదారులను కోరారు. గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే పేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలను మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు చేసింది ఏమీ లేదని అన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందని అన్నారు. అందులో భాగంగానే అర్హులైన పేదలకు ఇళ్లను మంజూరు చేస్తుందని అన్నారు. మండలంలోని కాస్బాగ్‌తాండా, గుడితాండా, సిర్పూర్, ముదక్‌పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోశారు. ప్రభుత్వం పేద ప్రజల కోసం ఇళ్లను మంజూరు చేసిందని అన్నారు. ఒక్కోక్క గ్రామానికి 25 నుంచి 30 ఇళ్లు మంజూరైనట్లు తెలిపారు. మొదటి విడత కింద గ్రామానికి వీటిని మంజూరు చేశారని రెండవ విడత కింద మిగిలిన వారికి ఇళ్ల మంజూరు అవుతాయని తెలిపారు. మంజూరైన లబ్ధిదారులు ఇళ్ల స్థలాలకు ముగ్గులు పోసుకొని ఇళ్ల నిర్మాణం చేపట్టుకోవాలని కోరారు. ఇంటి నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.5లక్షలు మంజూరు చేస్తుందని ఎంపీడీవో రాములు నాయక్ తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోస్తున్నట్లు తెలిపారు. లబ్ధిదారులు ఆలస్యం చేయకుండా నిర్మాణ పనులను తొందరగా చేసుకుంటే డబ్బులు కూడా తొందరగా వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ డైరెక్టర్‌పై దాడి

సిరికొండ మే 21 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మండలం న్యావనంది గ్రామశివారులో బోరుబావిలో మోటారు దింపుతున్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ రిక్కా ముత్తెన్నపై అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యుడు రమేష్, గంగాధర్ అనే దాడి చేశారు. ఎస్సై ఎల్.రామ్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మంగళవారం సాయంత్రం మాజీ ఎంపీటీసీ సభ్యులు ముస్కిల్ నరేందర్, మిక్కా ముత్తెన్న కలిసి బోరుబావిలో సబ్‌మెర్సిబుల్ పంపుసెట్టును దింపుతుండగా గంగాధర్ అనే వ్యక్తి మొదట ముత్తెన్నపై దాడికి తెగబడగా, ఈవిషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ సభ్యులు రమేష్ ముల్లకంపతో దాడిచేసి కొట్టాడు. ముత్తెన్నను కులం పేరుతో బూతులు తిట్టాడని ముత్తెన్న సిరికొండ పోలీసులకు ఫిర్యాదు చేశాడని ఎస్సై ఎల్.రామ్ తెలిపారు. ముత్తెన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం రాత్రి కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ముత్తెన్నపై దాడికి రమేష్ బోరు ప్రక్కన ముత్తెన్న బోరుబావి తవ్వుకున్నట్లు ప్రధాన ఆరోపణ. అయితే స్థానికులు మాత్రం ఇద్దరు కూడ చెరువు శిఖం భూమిలో బోరుబావి తవ్వుకున్నట్లు చెప్పుకుంటున్నారు. బుధవారం ఉదయం సంఘటన స్థలానికి ఎస్సై రామ్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, సర్వేయర్ వేర్వేరుగా వెళ్లి విచారణ చేసినట్లు సమాచారం. సర్వేయర్ మాత్రం కోఆర్డినేట్స్ తీసుకున్నారని, అది శిఖం భూమేనా? కాదా? అనేది ఇంకా నివేదికన ఇవ్వలేదని రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ గంగారాజం తెలిపారు. ముత్తెన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు రమేష్, గంగాధర్‌పై ఎస్సీఎస్టీ సెక్షన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎల్.రామ్ తెలిపారు. ముత్తెన్న మాట్లాడుతూ రమేష్ రెండేళ్ల క్రితం చెరువు శిఖం భూమిలో బోరుబావి తవ్వుకున్నాడని అన్నారు.తాను కూడ వ్యవసాయ పొలానికి నీళ్లు లేక పోవడం వల్ల నేను కూడ బోరు తవ్వుకుంటే నీళ్లు వచ్చాయని అన్నారు. మంగళవారం మోటారు దించుంటుంటే రమేష్ వచ్చి కులం పేరుతో దూషిస్తు కొట్టాడని ముత్తెన్న చెప్పారు.రమేష్, గంగాధర్‌పై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ముత్తెన్న ఎస్సైని కోరారు.

ఇచ్చిన మాటను కాంగ్రెస్ ప్రభుత్వం నిలుపుకుంది



: డిచ్‌పల్లిలో ఇళ్ల మంజూరు పత్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి

డిచ్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి):ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఏడాది కాలంలోనే నెరవేరుస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అన్ని స్థానాలను కైవసం చేసుకుంటుందని రాష్ట్ర కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ కాటిపల్లి నగేష్‌రెడ్డి అన్నారు. బుధవారం డిచ్‌పల్లి మండలంలోని ముల్లంగి గ్రామంలో 40 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందజేసి పలు ఇళ్ల నిర్మాణాలకు ఆయన భూమిపూజ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని బీఆర్ఎస్ నాయకుల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. ఇళ్లు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు గంగారెడ్డి, శ్రీనివాస్, మధు, గంగారెడ్డి, గంగాధర్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే పోచారం



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

వర్ని,మే21(ఆంధ్రజ్యోతి): వర్ని మండలం హుమ్నాపూర్ గ్రామంలో బుధవారం బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మెటల్ రోడ్డు పనులను ప్రారంభించారు. సీఆర్ఆర్ నిధులు రూ.50లక్షల వ్యయంతో అఫందీ ఫారం గ్రామం వరకు ఈ రోడ్డును నిర్మించనున్నారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ ఛైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ కులకర్ణి సురేష్ బాబా, నామాల సాయిబాబా, అప్పిరెడ్డి, లీలా శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ శిక్షణలో కోర్సు డైరెక్టర్‌పై.. దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడి సస్పెన్షన్

నిజామాబాద్ అర్బన్, మే 21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొనసాగుతున్న ఉపాధ్యాయ శిక్షణ తరగతులలో కోర్సు డైరెక్టర్‌పై దురుసుగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిని జిల్లా విద్యాశాఖాధికారి అశోక్ సస్పెండ్ చేశారు. డిచ్‌పల్లి మండలం ధర్మారం జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ శిక్షణలో కోర్సు డైరెక్టర్‌పై మెండోరా మండలం బస్సాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజిక్స్ టీచర్‌గా పని చేస్తున్న నవీన్ కుమార్ బుధవారం దురుసుగా ప్రవర్తించినట్టు ఆరోపణలు వెల్లువెత్తాయి.ఈవిషయా న్ని సీరియస్‌గా తీసుకున్న డీఈవో అశోక్ విచారణ జరపగా..ఆరోపణలు నిజమని తేలడంతో నవీన్‌కుమార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

పెద్ద హనుమాన్ జయంతికి ముస్తాబైన ఆలయాలు

● నేడు హనుమాన్ ఆలయాల్లో విశేష పూజలు



గోల్‌హనుమాన్ దేవాలయం



హనుమంతుడి మూలవిగ్రహం

నిజామాబాద్ కల్చరల్, మే 21 (ఆంధ్రజ్యోతి):వైశాఖ శుక్లపక్ష దశమి పూర్వభద్ర నక్షత్రంలో హనుమంతుడు జన్మించాడని శాస్త్రం చెబుతుంది. ప్రతియేటా వైశాఖ మాసంలో పెద్ద హనుమాన్ జయంతిని నిర్వహిం చడం ఆనవాయితీగా వస్తుంది. హనుమంతుడు వైశాఖ మాసాన్ని ప్రత్యేకంగా భావించి రామనామ స్మరణలో ముందుంటాడని భక్తులు విశ్వసిస్తారు. జన్మమాసంలో ఆంజనేయస్వామి పూర్తిగా ధ్యానంలోనే ఉండటంతో ఈమాసంలో స్వామికి భక్తులు విశేష పూజలు నిర్వహిస్తారు. వైశాఖ మాసం చివరి రోజుల్లో హనుమంతుడికి వడ, జిల్లెడు ఆకులు, పువ్వులు, తమలపాకులతో పూజించడం ప్రత్యేకంగా భావిస్తారు. హనుమాన్ జ యంతి రోజున స్వామికి పంచామృత అభిషేకాలతో పాటు హనుమంతుడి అష్టోత్తర నామాలతో పూజలు చేస్తారు. జయంతిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. వేదపండితుల వేద మంత్రోచ్ఛరణలతో ఉదయం నుండే హనుమంతుడికి అభిషేకాలు, ప్రత్యేక సింధూర సమర్పణ, అర్చన పూజలు జరుగనున్నాయి. జిల్లా కేంద్రంలోని గోల్‌హనుమాన్, సారంగ పూర్ హనుమాన్ దేవాలయం, నీలకంఠేశ్వర్‌లోని హనుమాన్ ఆలయం, నీరుగొండ ఆలయం, హనుమాన్ జంక్షన్, బోధన్‌లోని మారుతి దేవాలయం, ఆర్మూర్‌లోని జంబి హనుమాన్ ఆలయం, చీర్ హనుమాన్ దేవాలయం, రోకడ హనుమాన్ దేవాలయం, నల హనుమాన్ దేవాలయాలు హనుమాన్ జయంతి వేడుకలకు ముస్తాబు అయ్యాయి.

ప్రభుత్వ భూమిని కబ్జా చేసిన డీలర్‌పై చర్యలు తీసుకోవాలి

డిచ్‌పల్లి, మే 21 (ఆంధ్రజ్యోతి):డిచ్‌పల్లి మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఒడ్డెం నర్సయ్య 358 సర్వే నెంబర్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన పలుకుబడిని మాజీ ఎమ్మెల్యే సహకారంతో రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి ప్రభుత్వ భూమిని కబ్జా చేయడంతో పాటు పట్టా చేయించుకున్నాడని ఈ విషయంలో తహశీల్దార్ ప్రభాకర్‌ను కలిసి మిట్టపల్లి గ్రామస్తులు హబీబ్‌ఖాన్, వడ్ల గంగాధర్, సుంకెట సాయిలు, బెడద భాస్కర్, తదితర గ్రామాల ప్రజలు ఫిర్యాదు చేశారు. గతంలో 358 సర్వే నెంబర్ ప్రభుత్వ భూమిగా పహాణీలో ఉండగా డీలర్ నర్సయ్య రెవెన్యూ అధికారులను మచ్చిక చేసుకొని తన పేరు మీద పట్టా చేసుకోవడం ఎంతవరకు సమంజసం అని ఊడలమర్రి స్థలంలో తామంతా వనభోజనాలకు వెళ్లేవారమని రెవెన్యూ అధికారులు వెంటనే కబ్జా చేసి పట్టాచేసుకున్న భూమిని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో తహశీల్దార్ మాట్లాడుతూ వాస్తవ నివేదికలు పరిశీలించి చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



చెక్కులను అందజేస్తున్న అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్, మే 21 (ఆంధ్రజ్యోతి):సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ చెక్కులను పంపిణీ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనారోగ్యంతో చికిత్స పొందు తున్న బాధితులకు సీఎం సహాయనిధి ద్వారా 65 మందికి సుమారు రూ.27లక్షల 51వేల 200 విలువ గల చెక్కులను అందించడం జరిగిందన్నారు. ఎలాంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నుంచి దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల దర ఖాస్తులను వెంటనే సెక్రెటరియేట్‌కు పంపించి చెక్కుల జారీ విషయంలో జాప్యం లేకుండా చూడటం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో బీజేపీనాయకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చేతుల మీదుగా దళితరత్న అవార్డు

సిరికొండ,మే 21 (ఆంధ్రజ్యోతి)మాలమహానాడు జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు తలారి హేమంత్‌కు దళితరత్న అవార్డును నిజామాబాద్ రూరల్ ఎమ్మె ల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బుధవారం ప్రదానం చేశారు. సిరికొండ మండలం గడ్కోల్ గ్రామానికి చెందిన యువకుడు జిల్లా మాల మహానాడు కార్యనిర్వాహక అధ్యక్షుడిగా సిరికొండ మండల అధ్యక్షులుగా ఎస్సీబీసీ,ఎస్.టి,మైనారిటీల కోసం ఎన్నో సేవలందించాడని రాష్ట్ర ప్రభుత్వం తలారి హేమంత్‌కు దళితరత్న అవార్డు ప్రకటించడంతో ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి బుధవారం ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు జిల్లా అధ్యక్షులు సుంకరి మోహన్, డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్‌రెడ్డి, పోచయ్య,గంగాధర్,రాకేష్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



చికెన్ ధరలు



రకం	: లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	: రూ.130	రూ.240	రూ. 260
వెన్‌కాబ్(కిలో)	: రూ.140	రూ.250	రూ. 270



బంగారం ధరలు

బిస్కెట్ (10 గ్రా.)	ఆర్నమెంట్(10 గ్రా.)	వెండి(10 గ్రా.)
రూ.97,500	రూ.90,000	రూ.1025

సినిమా గైడ్ నిజామాబాద్



పీవీఆర్ మల్టీప్లెక్స్.. వేణుమాల్

స్క్రీన్-1 : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (10.10)
సింగిల్ (1.40, 7.55)
మిషన్ ఇంపాజిబుల్ (ఇంగ్లీష్) (4.25, 10.40)
స్క్రీన్-2 : శుభం (11.25)
: లవ్‌లీ (2.05) : సింగిల్ (4.35, 10.50)
: మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (7.20)
స్క్రీన్-3 : లెవన్ (10.40)
: యమదొంగ (1.35): 23 (5.15) : శుభం (8.05)
: ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (10.45)
స్క్రీన్-4 : ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (తెలుగు) (11.20, 1.50)
: హిట్-3 (4.20, 10.05)
: ఫైనల్ డిస్టినేషన్ బ్లడ్ లైన్స్ (ఇంగ్లీష్) (7.35)

ఉషాప్రసాద్ మల్టీప్లెక్స్..

స్క్రీన్-1 : సింగిల్ (1.30, 7.30)
: యమదొంగ (4.10, 10.30)
స్క్రీన్-2 : సింగిల్ (11.00 4.30, 10.30)
: హిట్-3 (1.30, 7.20)
స్క్రీన్-3 : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (10.20, 4.20, 10.20)
: వీరరాజు 1991 (1.30, 7.30)

లలితామహాల్ : యమదొంగ (11.15, 2.15, 6.15, 9.15)
దేవి : సింగిల్ (11.15, 2.15, 6.15, 9.15)
నటరాజ్ : మిషన్ ఇంపాజిబుల్ (తెలుగు) (11.15, 2.15, 6.15, 9.15)
విజయ్ : హిట్-3 (11.15, 2.15, 6.15, 9.15)

- నిజామాబాద్ అర్బన్